
గుంటూరు జిల్లాలో కిడ్నీ రాకెట్

- సహకరించిన రెవెన్యూ అధికారులు
- నకిలీ ఆధార్‌కార్డుతో ఫ్యామిలీసర్టిఫికెట్
- గుర్తించిన పోలీసులు
- వేదాంత ఆసుపత్రిపై అనుమానాలు
- మాకు వారితో సంబంధం లేదు : డాక్టర్

2లో..



మనం అమరావతి

శుక్రవారం | 5 | జనవరి | 2018 | పేజీలు : 8



మాట్లాడుతున్న మంత్రి కామినేని

సహకారంతో స్వచ్ఛతసాకారం

కైకలూరు, జనవరి 4, మనం న్యూస్:

ప్రజలందరికి సమిష్టికృషితోనే స్వచ్ఛభారత్ సాకారం అవుతుందని రాష్ట్ర వైద్యవిద్య ఆరోగ్యశాఖా మంత్రి, బిజెపి కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా కైకలూరు మండలం రామవరం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కామినేని మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం పాటుబడుతోందన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించెందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి కలిగి ఉండాలని సూచించారు. తద్వార పరిశరాలు పరిశుభ్రంగా ఉంటాయని, ప్రజలు వ్యాధుల భారీన పడకుండా ఉంటారన్నారు. దీనిలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతం నిర్వహించి మహిళలకు పసుపు కుంకుమ, గాజులు, చీరలు, పంపిణి చేసారు. జన్మభూమి కార్యక్రమంలో సంక్షేమ పధకాలకు సంబంధించి ప్రజలు ఇచ్చే అర్జీలన్ని వేగవంతంగా పరిష్కరిస్తారన్నారు. దీనిలో భాగంగా రామవరంలో 38 లక్షలు విలువగల నీటిపథకాన్ని ప్రారంభించారు. అదే విధంగా మండవల్లి మండలం గన్నవరం గ్రామంలో జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో మంత్రి పాల్గోన్నారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ చలమలశెట్టి రామానుజయ (ఆవకూరు రాము) మాజీ ఎమ్మెల్సి కమ్మిలి విఠల్‌రావు, కైకలూరు ఎయమ్‌సి ఛైర్మెన్ సామర్ల శివకృష్ణ, బండి సత్యవతి, జడ్పిటిసి బొమ్మనబోయిన విజయలక్ష్మి , డిఎస్పి మహేష్, నియోజక వర్గ ప్రత్యేక అధికారి ఆనంద్ బాబు, తహసిల్దార్ శ్రీనివాస్‌నాయక్, యంపిడివో దివాకర్, యమ్‌పిపి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందరి ధీమా

- జన్మభూమి - మాఊరులో పాల్గొన్న మంత్రులు పరిటాల సునీత, నక్కా ఆనందబాబు

2లో..



ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్

ప్రజల ముందుకు పాలన

- పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం
- అత్తోట గ్రామంలో 1824 మందికి రుణమాఫీ, 494 మందికి పెన్షన్‌లు
- జన్మభూమి- మాఊరులో పాల్గొన్న మంత్రి లోకేశ్
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి నారా లోకేశ్

గుంటూరు,జనవరి4, మనం ప్రతినిధి:

ప్రజలు సమస్యల పరిష్కారం కోసం అధికారుల చూట్టూ తిరగాల్సిన అవసరం లేదనీ... ప్రభుత్వం, అధికారులే ప్రజల ముందుకు వస్తున్నారని గ్రామీణాభివృద్ధి , ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. గురువారం జిల్లాలోని కొల్లిపర మండలం, అత్తోట గ్రామంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొని ప్రసంగిస్తూ... దేశంలో ఏరాష్ట్రం అమలు చేయని విధంగా రియల్ టైం గవర్నెన్స్ అందిస్తున్నాం. ప్రజా సమస్యలను ముందుగానే గుర్తించి ప్రజలు ఫిర్యాదు చేసేలోపే వాటిని పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రూ.16000 కోట్లు లోటు బడ్జెట్ ఉన్నా ఒక్క అత్తోట గ్రామంలోనే 1824 మందికి రైతు రుణమాఫీ చేశాం. డ్వాక్రా రుణాలు మాఫీ చేశాం. రూ. 6వేలు ఇచ్చాం, త్వరలోనే మరో రూ. 4వేలు మీ అకౌంట్లలో వేస్తామన్నారు. గ్రామాల్లో నిరంతరం కరెంటు ఇస్తున్నాం. అత్తోట గ్రామంలో 494 మందికి పెన్షన్‌లు ఇస్తున్నాం.

ఉమ్మడి రాష్ట్రంలో 70 లక్షల మందికి పెన్షన్ వస్తే... ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనే 50 లక్షల మందికి పెన్షన్‌లు ఇస్తున్నామన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు 105 టీఎంసీలు నీరిచ్చి పంటలను కాపాడిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదని కొనియాడారు. దేశంలో మొదటి సారి నదుల అనుసందానం చేసింది చంద్రబాబు అన్నారు. కేవలం ఈ 3 ఏళ్లలో 27 లక్షల 43 వేలు మరుగుదొడ్లు కట్టించి రూ. 3200 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో మంత్రులు నక్కా ఆనందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, కలెక్టర్ కోన శశిధర్, ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, జెడ్పీ ఛైర్ పర్సన్ జానీమూన్ తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2లో...

ప్రజల ముందుకు పాలన

(మొదటిపేజీ తరువాయి)

అత్తోట గ్రామానికి సిసి రోడ్లు, డ్రైయినేజీ, పంచాయతీ భవనం ఏర్పాటు..

అత్తోట గ్రామంలో సిసిరోడ్లు, డ్రైయినేజీ, పంచాయతీ భవన నిర్మాణా న్ని ఆరు నెలలో పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గ్రామాల అభివృద్ధికి 10 స్టార్ ఫార్ములా అమలు చేయబోతున్నామన్నారు. 10 స్టార్ ఆధారంగా గ్రామాలకు ర్యాంకింగ్స్ ఇస్తామన్నారు. ర్యాంకింగ్స్ ఆధారంగా గ్రామాలకు ప్లాటినం,గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ అవార్డులు ఇస్తామన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కార్యక్రమంలో జయమంగళ

కైకలూరు, జనవరి 4, మనం న్యూస్: ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కైకలూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి నిమోజకవర్గ ఇన్‌చార్జ్ జయమంగళ వెంకటరమణ అన్నారు. జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా మండవల్లి మండలం మోకాసకలవపుడి గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయమంగళ మాట్లాడుతూ ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తోందన్నారు. దీనిలో భాగంగా స్త్రీ, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక సీమంతం కార్యక్రమంలో స్త్రీలకు పసుపు కుంకుమ చీరలు పంపిణీ చేసారు. అదే విధంగా సంక్రాంతి పండుగ సరదర్భంగా హిందువులకు చంద్రన్న కానుక పంపిణీ చేసారు. కార్యక్రమంలో టిడిపి నేతలు వీరబత్తిన సుధ, రాధాకృష్ణ, పి.లక్ష్మిరాణీ, బిజెపి నేత లావేటి వీరశవాజి, తహసిల్దార్, యంపిడివో తదితరులు పాల్గోన్నారు.

సుబాబుల్ రైతాంగ సమస్యలు

తక్షణమే పరిష్కరించాలి

నందిగామ,జనవరి 4 మనం న్యూస్ : సుబాబుల్ రైతుల సమస్యలను పరిష్కరించటంలో చంద్రబాబు సర్కారు పూర్తిగా విఫలమైందని, చంద్రబాబు అధికారం చేపట్టి న నాటి నుండి అనేక దాఫాలుగా సమస్యను పరిష్కరించమని కోరిన ఇప్పటికి సమస్య తీరలేదని సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిమ్‌లు విమర్శించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం విలేఖర్ల సమావేశంలో సిపియం నాయకులు మాట్లాడుతూ ఎఎంసి గుర్తించిన వే బ్రిడ్జిల దగ్గర సుబాబులు కర్రను తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సుబాబులు కర్ర కొనుగోలు చేయాలని కోరుతూ నందిగామ ఎఎంసి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నందిగామ ప్రాంతంలో పెంచుకున్న ధర రూ.4400 రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ధర అమలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2015లో సుబాబులు ధర టన్నుకు 2 వందలు పెంచి రూ.4600లకు పేపరు కంపెనీలు కొనుగోలు చేయిస్తామని చెప్పి ఇంత వరకు అమలు పర్చ లేదన్నారు. కాని పేపరు కంపెనీల ప్రయోజనం కొరకు రైతులు ఐక్యతకు గండి కొట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏ జిల్లాకు ఆ జిల్లా ధర నిర్ణయించుకొనే విధంగా జిఓ నెం. 143 తీసుకురావటంతో దానిని అడ్డు పెట్టుకుని పేపరు కంపెనీలు ప్రకాశం జిల్లాలో రూ.400 ధర తగ్గించి 4 వేలకు కొనుగోలు చేసి రైతులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌పోటర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రం మొత్తం ఒకే ధర అమలు జరుపుతాం, 143, 493 జిఓలు రద్దు చేస్తామని, 4600లకు కొనుగోలు చేపిస్తాం, సుబాబులు బకాయిలు సిఎం ఎఫ్ నుండి 3వ వంతు చెల్లిస్తాం అని చెప్పి నెల రోజులు కావస్తున్నా ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అనేక సమావేశాలు జరిపి సరైన నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు.


చంద్రన్న బీమా అందరి ధీమా

గుంటూరు, జనవరి 4, మనం ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన చంద్రన్న బీమాలో ప్రతిఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకొని ధీమాగా ఉండాలని మంత్రులు పరిటాల సునీత, నక్కా ఆనందబాబులు పిలుపునిచ్చారు. గురువారం జిల్లాలోని వేమూరు నియోజక వర్గం, జంపని గ్రామంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో మంత్రులు పాల్గొని స్వచ్ఛాంధ్రప్రదేశ్ అనే అంశంపై చర్చించారు. నూటికి 80శాతం మంది సంతృప్తి చెందేలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చే స్తుందన్నారు.

మలవిసర్జన రహిత గ్రామాలుగా తీ ర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు.

గుంటూరు జిల్లాలో కిడ్నీ రాకెట్

- సహకరించిన రెవెన్యూ అధికారులు
- నకిలీ ఆధార్‌కార్డుతో ఫ్యామిలీసర్టిఫికెట్
- గుర్తించిన పోలీసులు
- వేదాంత ఆసుపత్రిపై అనుమానాలు
- మాకు వారితో సంబంధం లేదు : డాక్టర్




గుంటూరు,జనవరి4, (మనం ప్రతినిధి): గుంటూరు జిల్లాలో కిడ్నీ రాకెట్ బయట పడింది. నర్సరావుపేట కేంద్రంగా కొనసాగుతున్న కిడ్నీల మార్పిడి వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. నకిలీ ధ్రువ పత్రాలతో బంధువుల పేరిట కిడ్నీ మార్పిడిగా చూపిస్తూ దందా నిర్వహిస్తున్నట్ల తెలిసింది. గుంటూరు ప్రైవేటు ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేసినట్లు భావిస్తున్నరు. దుర్గి మండలం ముటుకూరు వాసి కిడ్నీ కొనుగోలుతో ఈ రాకెట్ బయటపడింది. కిడ్నీ దాత ఫోటోతో ఈ ముఠా నకిలీ ఆధార్ కార్డుతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం ప్రయత్నించగా పోలీసులు వీరిని పట్టుకున్నారు. మారుమూలగ్రామాలు తండాల లోని గిరిజనుల పేదరికం నిరక్షరాస్యతే పెట్టుబడిగా వారి కిడ్నిలతో వ్యాపారం చేస్తూ...లక్షలు గడిస్తున్నారు. గుంటూరు జిల్లా నర్సరావు పేట లోని కొందరు దళారులు, వ్యాపారులు ఈ దళారులకు రెవెన్యూ అధికారుల సహాయ సహకారాలు ఉన్నట్లు నేటి సంఘటనతో తేటతెల్లమైంది.ఇప్పటికే ముగ్గురు కిడ్నీలు మార్పిడి చేయగా మరోపేరుతో కిడ్నీ మార్పిడి విషయం లో పోలీసులు నకిలీ ధృవ పత్రాల దళారీల ముటాగుట్టురట్టు చేశారు. జిల్లాలలోని దుర్గి మండలం ముటుకూరు తండాకు చెందిన మూడావత్ వెంకటేశ్వర్ నాయక్‌కు సంబంధించిన కిడ్నీలు తొలగించి గుంటూరుకు చెందిన శివనాగేశ్వరరావుకు అమర్చిందుకు పట్టణానికి చెందిన దళారి రావూరి రవిచౌదరి ఆసుపత్రి వైద్యులతో లక్షల్లో బేరం కుదుర్చుకున్నట్లు తెలిసింది. అయితే నిబంధనల ప్రకారం కిడ్నీలు దానంగా ఇచ్చే వ్యక్తి సంబంధిత రోగికి, బంధువై ఉండాలి. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించాలి. లేదా ఇతరులు ఎవ్వరెనా కిడ్నీలు దానం చేయాల్సి వస్తే...జిల్లా కలె క్టర్ ఆధ్వర్యంలోని కమిటీ ఆమోదం పొందాలి. గుంటూరులోని వేదాంత ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న శివనాగేశ్వరరావుకు తాను బంధువునంటూ... తన కిడ్నీని ఆయనకు దానం ఇచ్చేందుకు ఫ్యామిలీ మెంబర్, రెసిడెన్సీ సర్టిఫికెట్ కోసం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అర్జీ అందజేశారు.

అయితే ఈ అర్జీని స్థానిక బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయ్‌కుమార్ స్వయంగా తహశీల్దార్‌తో ఫోన్‌లో సంప్రదించి డ్రైవర్ ద్వారా అందజేసినట్లు తహశీల్దార్ మీడియాకు తెలిపారు. కారణం గుంటూరులోని వేదాంత ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చింతా రామకృష్ణ కపిలవాయి విజయ్‌కుమార్‌కు స్వయాన అల్లుడు. ఇదిఇలా ఉండగా తహశీల్దార్ కార్యాలయంలో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం అందజేసిన అర్జీలోని ఆధార్ కార్డులో రావూరి రవి చౌదరి ఫోటోకు బదులుగా వెంకటేశ్వర నాయక్ ఫోటోను మార్పింగ్ చేసి అందజేశారు. యథాతథంగా తహశీల్దార్ కార్యాలయం వారు సదరు సర్టిఫికెట్లును పరిశీలించినట్లు రికార్డుల్లో నమోదు చేసుకుని సర్టిఫికెట్లు జారీ చేశారు. కిడ్నీ మార్పిడికి సంబంధించిన సర్టిఫికెట్లను పోలీసు వారు కూడా ధ్రువీకరించాల్సి ఉంది. రెవెన్యూ కార్యాలయంలో గుట్టుచప్పుడు కాకుండా పనిచేయించుకున్న దళారులు, వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ధ్రువీకరణకు వెళ్లారు.

పోలీసులు తమ వద్ద ఉన్న ఆధార్ బార్ కోడింగ్ యాప్‌లో దరఖాస్తు దారుని పేరు, చిరునామా పరిశీలించగా అవి తప్పుడు ధ్రువీకరణ పత్రాలుగా తేలాయి. ఈ విషయాన్ని పోలీసులు తిరిగి తహశీల్దార్ కార్యాలయానికి సమాచారం అందించగా ,ఆత్మరక్షణలో పడ్డ తహశీల్దార్ విజయజ్యోతి కుమారి సదరు అర్జీదారులపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది. ఇప్పటికే తహశీల్దార్ కార్యాలయం నుంచి జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లతో గుంటూరులోని వేదాంత ఆసుపత్రిలో ముగ్గురికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. నరసరావు పేట తహశీల్దార్ నుంచి వరుసగా సర్టిఫికెట్లు జారీ కావడం, వేదాంత ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌జరగటంలో ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా కిడ్నీల మార్పిడి వ్యవహారంలో సూత్రధారులు రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోషియేషన్ అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్ అని తహశీల్దార్ విజయజ్యోతికుమారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా కిడ్నీల వ్యవహారంపై తమ ఆసుపత్రికి ఎలాంటి సంబంధం లేదని డాక్టర్ చింతా రామకృష్ణ పేర్కొన్నారు.

ప్రజా సమస్యలు జన్మభూమిద్వారా పరిష్కరించుకోండి



చంద్రన్న భీమాకార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, జనవరి 4, మనం న్యూస్: పట్టణంలో 7,8,9 వార్డులలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి శాసన సభ్యులు శ్రీ రాం రాజగో పాల్, మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ జన్మభూమిలో అనేక ప్రజాసమస్యలు పరిష్కారం అవు తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జన్మ భూమి కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తుందని అన్నారు. చైర్మన్ ఇంటూరి మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాల వలన ఒరిగేది ఏమిలేదని, గత జన్మభూమిలో ఇచ్చిన హామీలే ఇంతవరకు పరిష్కారం కాలేదని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే సంక్షేమ ఫలాలు నేరుగా అందిస్తే ఎంతో బాగుంటుందని సూచించారు. అనంతరం లబ్దిదారులకు చంద్రన్న భీమా కార్డులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.రమేష్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ,కౌన్సిలర్లు కొర్రకూటి సైదులు, ఇంటూరి హైమావతి, కర్లపాటి వెంకట శ్రీనివాసరావు, జన్మభూమి కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తీర్చేందుకే జన్మభూమి



జగ్గయ్యపేట రూరల్, జనవరి 4 మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమిమాఊరు ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో లబ్దిచేకూరుతుందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని జయంతిపురం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం ఆహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్ర ప్రజల మౌలిక అవసరాల కల్పనలో ముఖ్య మంత్రి ఎల్లప్పుడు ముందుంటారని అన్నా రు. అదేవిధంగా చిన్నారులకు అన్నప్రాసన, గర్భి ణీలకు సామూహిక సీమంతాలు నిర్వ హించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాం స్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాళ్ళూరి పార్వతి, యంఈవో రవీంద్రనా యక్, యంపిడివో ప్రసాద్, తాళ్ళూరి వెంకటేశ్వర్లు, రెవిన్యూ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి

చక్కటి వేదిక : జీవీ

వినుకొండ: ప్రజా సమస్యల పరిష్కారా నికి జన్మభూమిమాఊరు కార్యక్రమం ఒక చక్కటి వేదిక అని ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని7,8 వార్డుల తో పాటు ఈపూరు మండలంలోని అంగలూ రు, ఈపూరు గ్రామాలలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంత ఇంటిని కల్పించేందుకు ఎన్టీఆర్ గృహకల్ప పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి బజారుకు సిసి రోడ్డుకు చంద్రన్న బాట ద్వారా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, నిరుద్యోగ యువ తకు ఉపాధి కల్పించేందుకు, రాష్టంలో పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 12 దేశాలలో పర్యటిం చి పెట్టుబడులను తీసుకువచ్చి, పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం పలు సిసి రోడ్లుకు ఆయన శంకుస్ధాపన, ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయటంతో పాటు సాము హిక సీమంతం కార్యక్రమంలో పా ల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సమీరాఖాన మ్, వైస్ ఛైర్మన్ పెండాల శ్రీనివాసరావు, కమిషనర్ రవీంద్ర, అధికారులు పాల్గొన్నారు.

చంద్రన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ఈపూరు: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జన్మభూ మి మా ఊరు కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులు అన్నారు. మండలంలోని అంగలూరు, ఈపూరు గ్రామా లలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్ర మానికి ఆయన హజరై పలు అభివృద్ది కార్యక్ర మాలకు శంకుస్ధాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను మంజూరు చేసిందన్నారు. రాష్ట్రాభివృద్ది ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమన్నా రు. ఇళ్ళులేని నిరుపేదలందరికి ఇళ్ళ నిర్మాణం చేపట్టి తీరుతామన్నారు. పించన్లతో వృద్దులకు భరోసా కల్పించారన్నారు. అనంతరం గర్భి ణీల సీమంతం కార్యక్రమం లో పాల్గొన్నారు. మోడల్ స్కూల్, కేజిబివి విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిం చారు. కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ విజయచందర్, సర్పచ్‌లు గోగుల సుబ్బయ్య, పతకమూరి పుల్లమ్మ, ప్రత్యేకా. దికారి సుభాషిణి, ఎంపిపి రాపర్ల రామాంజ మ్మ, జెడ్పిటిసి కన్నయ్య, తహశీల్దార్ టి. ప్రశాంతి, ఎంపిడివో ఈవూరి బూసిరెడ్డి, డిప్యూటి తహశీల్దార్ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాపర్ల జగ్గారావు, ఎంపిసిలు, సొసైటి అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, పోట్ల నాగేశ్వరరావు, మండల స్దాయి అధికా రులు పాల్గొన్నారు.

అర్జీల వెల్లువ

శావల్యాపురం : మండలంలోని గుంటు పాలెం, వయ్యకల్లు గ్రామాలో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా సభలో గ్రామస్తులు రేషన్ కార్డులు, పించన్‌లు, ఎన్టీఆర్ గృహాల కొరకు దరఖాస్తులు అందించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీలను అందించారు. కార్యక్రమం లో తహశీల్దార్ కోటేశ్వరరావు నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



వినుకొండ, జనవరి 04, మనం న్యూస్ : సావిత్రి బాయి పూలే జీవితం ఆదర్శనీయం అని ముస్లిం మైనార్టీ నాయ కులు షమీమ్‌ఖాన్ అన్నారు. జయంతి వారోత్సవాలలో భాగంగా భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహంలో సావిత్రి బాయి 187వ జయంతి వారోత్సవాలను జై భీమ్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మైనార్టీ నాయకులు షమీమ్‌ఖాన్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మహిళలకు ఆదర్శనీయమన్నారు. ఫౌండేషన్ వ్యవస్ధాపకులు ముట్లూరి ఎలీషా బాబు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని బాలికలు ఉన్నత శిఖరాలు అధిరోహించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ శ్యామలదేవి, బహుజన రచయిత వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సాబీర్ హుస్సేన్, న్యాయవాద సంఘం ఉపాధ్యక్షు లు గంధం హరిప్రసాద్, ఇన్సాన్ జాతీయ కమిటి సభ్యులు ఎం.ఎ.సాలర్, లెక్చరర్ రాబర్ట్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు ఆసరా అభినందనీయం



బాపట్ల రూరల్, జనవరి 4 మనంన్యూస్:ఎల్.జి.ఎం. స్వచ్ఛందసంస్థ హాస్టలు ఏర్పాటుచేసి విద్యా,వైద్య,భోజన సదుపాయాలు కల్పించి ఆసరాగా నిలవటం అభినందనీయమని, వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం పంచాయితీ హనుమాన్‌నగర్‌లో ఎల్.జి.ఎం. అనాధ ఆశ్రమం 15వ వార్షికోత్సవంలో వేగేశన నరేంద్రవర్మ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అనాధ విద్యార్ధులకు ఉచితంగా నోటుపుస్తకాలు అందించారు. భవిష్యత్తులో తమ ఫౌండేషన్ తరుపున ఆనాధాశ్రమానికి తమ వంతు సహాయసహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం బాపట్ల పట్టణం ప్యాడిసన్ పేట తుఫాను రక్షిత భవనంవద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొని,కేకు కట్‌చేసి,ప్రసంగించారు. కార్యక్రమంలో ఎల్.జి.ఎం. అనాధాశ్రమ పాస్టరు శ్యామ్యూల్ , మార్కు జీవరత్నం, బి. నాగరత్తమ్మ,అనిత ,నాగరత్నం, దేవయూత్, కాలనీవాసులు పాల్గొన్నారు

కుటుంబ కలహాలాతో ఆత్మహత్య

బాపట్ల నేరవిభాగం జనవరి 4 మనంన్యూస్: కటుంబ కలహాలా నేపథ్యం లో బాపట్ల పట్టణం 7వ వార్డు శారదాపురి కాలనీకి చెందిన కట్టుపల్లి జాన్సన్ బాబు పురుగుల మందు త్రాగి ఆత్మహత్యచేసు కున్న సంఘటన గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కట్టుపల్లి జాన్సన్ బాబు కుటుం కలహాలతో బాధపడుతూ గురువారం బాపట్ల మండలం నాగరాజు కాలువ రైల్వే ట్రాకుపై పురుగులమందు తాగి ఆత్మహత్యకు ప్పాడ్డాడని పట్టణ ఎస్. ఐ.రవిశంకరరెడ్డి తెలిపారు. శవాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో అచ్చంపేట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మృతి

సత్తెనపల్లి, జనవరి 04(మనం న్యూస్) : గుండెపోటుతో వ్యక్తి మృతిచెందిన సంఘటన పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో గురువారం జరిగింది. అచ్చంపేట కు చెందిన సందెపోగు సత్యం(52) హైదరాబాద్ వెళ్ళేందుకు అచ్చంపేట నుంచి రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. టిక్కెట్ తీసుకునే క్రమంలో అక్కడే గుండెపోటు రావడంతో కుప్పకూ లిపోయాడు. దీంతో చుట్టు పక్కల వారు చూసేసరికి మృతిచెందాడు. దీంతో వారు తమ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడు సత్యం అచ్చంపేట మండల వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్. సత్యం మృతదేహాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు అంబటి రాంబాబు, కావటి మనోహర్‌నాయుడు, సయ్యద్‌మాబు,కోడిరెక్క దేవదాసు తదితరులు పరామర్శించారు.

ఉచిత కంటి వైద్యశిబిరం


నూజెండ్ల, జనవరి 04, మనం న్యూస్ : శివశక్తి ఫౌండేషన్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పౌండేషన్ మేనేజర్ జీ.వి.రమణారావు అన్నారు. నూజెండ్ల మండలంలోని పాతకొత్తపాలెం, కొత్తకొత్తపాలెం గ్రామాలలో ఉచితం కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైద్యశిబిరంలో సుమారు 302 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారీలో 211 మందికి కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

నందిగామ, జనవరి 4 మనం న్యూస్ : వ్యాయామం చేయటం ద్వారా శరీర దృఢత్వంతో పాటు మనిషి ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారని నందిగామ డిఎస్పి టి.రాధేష్ మురళీ తెలిపారు. నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలోని మాజీ ఎంఎల్ఎ కీర్తిశేషులు తంగిరాల ప్రభాకరరావు స్మారక ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ద్వారా మంజూరు అయిన రూ. 12 క్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటరును గురువారం డిఎస్పి టి.రాధేష్ మురళీ ప్రారంభించారు. ఈ జిమ్ సెంటర్‌తో పాటు షటిల్ కోర్టు, బాక్సింగ్ కోచింగ్ సెంటరు, క్రికెట్ కోచ్ క్యాంపు, పార్కు తదితర ప్రదేశాలను డిఎస్పి పరిశీలించారు. జిమ్ సెంటరులో నూతనంగా ఏర్పాటు చేసి జిమ్ నందు డిఎస్పి కొద్ది సేపు వ్యాయామం చేశారు. గ్రామీణ ప్రాంతంలో క్షలాది రూపాయల వ్యయంతో ప్రజలకోసం జిమ్ సెంటరును నిర్మించడం అభినందనియమని, జిమ్ సెంటర్‌ను పరిశీలించిన అనంతరం డిఎస్పి అనందం వ్యక్తం చేశారు. మహిళలకు ఏర్పాటు చేసిన జిమ్‌ను కూడా పరిశీలించారు. మైదానంలో కోద్దిసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ వ్యాయామం చేయటం ద్వారా శరీరం దృఢంగా ఉంటుందన్నారు. జిమ్, వ్యాయామం చేయటం వల్ల ఒత్తిడి తగ్గుతుందని రోజుంతా ప్రశాంతంగా ఉంటుందన్నారు. నిత్యం వాకింగ్, వ్యాయామం చేయాలని కోరారు. జిమ్ చేయటం ద్వారా బాడీ ఫిట్ నెస్ పెరుగుతుందన్నారు. రోగాలు దూరమవుతాయని అన్నారు. శాప్ డైరెక్టరు బండారు హనుమంతురావు మాట్లాడుతూ నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో జిమ్ సెంటరులో అధునాతన జిమ్ ఇన్‌స్ట్రుమెంట్స్ వచ్చాయని తెలిపారు. శరీరంలో కావాల్సిన ప్రతి అవయవం చక్కగా రూపొందించుకోవటానికి ఈ జిమ్‌లో అన్ని మిషన్స్ వచ్చాయని అన్నారు. జిమ్ చీఫ్ కోచ్ నూరుద్దీన్ మాట్లాడుతూ జిమ్ చేయటం ద్వారా శరీరం మనకు కావాల్సిన రీతిలో షేప్స్ తయారు చేసుకోవచ్చునని తెలిపారు. సిక్స్ ప్యాక్ బాడీ తయారు చేసుకో వచ్చునని తెలిపారు. మనిషి శరీరంలో ఉన్న అవయవాలు ధృడంగా తయారు చేసుకోవటానికి జిమ్‌లో అన్ని మిషన్స్ ఉన్నాయని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయస్సు పైబడిన వారు సైతం జిమ్ చేసుకోవటానికి వీలు ఉందని అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్న జిమ్ ఆధునిక మోడల్ అని అన్నారు. పాఠశాలలో ఉన్న పాత జిమ్ వేరే గదిలోకి మార్చటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శాఖమూరి వంశీధర్, జెడ్పీటిసి వాసిరెడ్డి ప్రసాద్, ఉన్నం నరసింహారావు, అసిస్టెంట్ కోచ్ అభి, మహిళా జిమ్ కోచ్ అనూష, ట్రైయినర్స్ అదిల్, నాగార్జున, బాషా, కమల్, ఖాశీ విశ్వేశ్వరరావు, దుర్గ, భాను, మోహన్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెసరమల్లి శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



జిమ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డిఎస్పి రాధేష్ మురళీ



డిఎస్పి రాధేష్ మురళీ



జిమ్ సెంటరును పరిశీలిస్తున్న రాధేష్ మురళీ

ప్రకృతి వ్యవసాయ శిక్షణ కేంద్రంలో

పలువురికి అస్వస్థత


గుంటూరు, జనవరి3, మనం ప్రతినిధి : ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి సుమారు 7వేల మంది వరకు రైతులు పాల్గొన్నారు. బుధవారం కొంతమంది జ్వరం, మరికొందరు కడుపు నొప్పి, డస్ట్ అలర్జీ, జలుబు ఇలా రకరకాల సమస్యలతో అనేక మంది రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈనాలుగురోజుల్లో మొదటిరోజు 1290, ఒకటవ తారీకు 1440, రెండవ తారీకు 370, మూడవ తారీకు 341తో కలిపి మొత్తం 3,441 ఓపీలు నమోదవడం విశేషం. అందులో బుధవారం ఒక్కరోజు సుమారు 70 మంది వరకు కడుపునొప్పితో ఇబ్బంది పడ్డారు. 20 మందికి సెలైన్‌లు ఎక్కించామని డాక్టర్లు చెప్పారు. నిన్న మిగిలిన ఆహారాన్ని మరుసటి రోజు ఆహారంలో కలిపితే... ప్రస్తుతమున్నవి కూడా పాడవుతాయని భోజనాల వద్ద భోజనం చేస్తూ వ్యవసాయశాఖ అధికారులు అనుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది. మూడురోజుల క్రితం పేపరులో పడటంతోనే అరటి పండు కూడా ఏర్పాటు చేశారేమోనని వ్యవసాయశాఖ అధికారులు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా ఇప్పటికైనా నాణ్యమైన భోజనం అందించి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపైన ఎంతైనా శిక్షణ పొందుతున్న రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మెడికల్ ఆఫీసర్ డా. జి.కీర్తిని వివరణ కోరగా...... ఫుడ్ పాయిజన్ ఏమీ జరగలేదు. వాటర్ మారడంతో సమస్య తలెత్తింది. వాతావరణం మారడం కూడా ఇందుకు ఒక కారణం. తిన్న అన్నం అరగక 70మందికి కడుపునొప్పి వచ్చింది. 20మందికి సెలైన్‌లు పెట్టాం. ఇక్కడకు వచ్చిన వారందరూ వేర్వేరు ప్రాంతాల వారు కావడంతో వారికి భోజనం సరిపడక అన్నం అరగలేదు. మొత్తం ఈనాలుగు రోజుల్లో 3,441 ఓపీ నమోదయ్యాయి. కొంత మంది డీహైడ్రేషన్‌కు గురయ్యారు. జేసీ, డిప్యూటీ డైరెక్టర్ క్యాంప్ ఇన్‌ఛార్జ్ డా.చంద్రశేఖర్‌తో కలిసి విషయంపై చర్చించి మెనూ మార్చారు. - డా. జి. కీర్తి , మెడికల్ ఆఫీసర్













అంబేద్కర్ జీవితం యువతకు

ఆదర్శం కావాలి

వేగేశన పౌండేషన్ ఛైర్మన్ నరేంద్రవర్మ

బాపట్ల రూరల్, జనవరి 4 మనంన్యూస్: భారత రాజ్యాంగ నిర్మాతగా అసమానతలను తొలగించేందుకు అహర్నిశలు కృషి చేసిన డా॥బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం నేటి విద్యార్థులకు యువతకు ఆదర్శప్రాయం కావాలని వేగేశన పౌండేషన్ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నాయకుడు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. గురువారం సాయంత్రం బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం లోని దాసరి కాలనీలో నూతనంగా నిర్మించిన డా॥బాబాసాహెబ్ విగ్రహాన్ని నరరేంద్రవర్మ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అక్కడి చర్చి 5వ వార్షికోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని నరేంద్రవర్మ మాట్లాడుతూ, అంబేద్కర్ ఒక వ్యక్తిగాదు, మహాశక్తి అని కోనిఆడారు.అయన చూపిన బాటలో అందరూ నడిచి, దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. తమ ఫౌండేషన్ తరుపున గ్రామంలో చర్చికి తమ వంతు సహాయసహాకారాలు అందజేస్తామన్నారు. గ్రామస్తులంతా ఐక్యంగా వుండి అభివృద్ధి పనులను చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంటరానితనం నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జి.చార్వాక,బహుజన కేరటాలు పత్రికాసంపాదకులు పల్నాటి శ్రీరాములు,గ్రామ సర్పంచ్ దాసరి కేతోర, పాస్టరు దాసరి మత్యేసు,గ్రామపెద్దలు, యువజనసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పట్టణ,గ్రామాలాభివృద్ధే

జన్మభూమి ధ్యేయం

ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల, జనవరి 4 (మనంన్యూస్ ప్రతినిధి): ప్రభుత్వ పాలనలో ప్రజలను భాగస్వాములను చేసి పట్టణ, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయటమే ధ్యేయంగా జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని, గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ తెలుగుదేశంపార్టీ బాపట్ల అసెంబ్లీ ఇన్‌చార్జి అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. గురువారం 3వ వార్డులో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అయన మాట్లాడుతూ అర్హులందరికి ఫింఛన్‌లు ,రేషన్ కార్డులను మంజూరు చేస్తామన్నారు. గత జన్మభూమిలో రేషన్ కార్డులు, ఫింఛన్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నావారికి ఈ జన్మభూమి సభల్లో అందిస్తున్నామన్నారు. ప్రజల నుంచి అందిన వినతులను అక్కడిక్కడే పరిష్కారించాలని సంభందింత అధికారులనున ఆదేశించారు.ఈ సందర్భంగా ఫింఛన్లు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. వివిధ బ్యాంకులద్వారా 315 మంది రుణాల కోసం దరఖాస్తు చేశారన్నారు. ఈ సందర్భంగా ఐసిడిసి ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్‌వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన పలు చిరుధాన్యల ప్రదర్శినను అన్నం సతీష్ తిలకించి కొన్ని ప్రదార్థాలను తిని బాగా రుచిగా చేసారని, అంగన్‌వాడీలను అభినందించారు. పట్టణ సి.ఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ యువత చెడుమార్గంలో పయనించకుండా వుండేలా, మొట్టమొదట తల్లిదండ్రులే జాగ్రత్తలు విహించాలన్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయినుండి క్రమశిక్షణతో కూడిన బోధనలతోపాటు తల్లి,తండ్రి,గురువులను ఏలా గౌరవించాలో తెలి యజేయలన్నారు. సభలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లీశ్వరి మాట్లాడుతూ పట్టణంలో ఏ సమస్యనేన స్వయంగా తన దృష్టికి తీసుకొనివస్తే ఆ సమస్యలను వారం పది రోజులల్లో పరిష్కారిస్తానని అన్నారు. ప్రజలు జన్మభూమి సభల్లో పాల్గొని తమ సమస్యలను పరిష్కా రించుకోవాలిని కోరారు. సభలో మున్సిపల్ కమీషనర్ వెంకట కృష్ణయ్య, డి.ఇ. సీతారామయ్య, వార్డు మున్సిపల్ కౌన్సిలర్స్ యర్లగడ్డ పార్వతి, సాయి రామ్, యక్కలదేవి నాగరాజు, ముస్లీం మైనారీటి విభాగం పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, పార్టీ సీనియర్ నాయకలు పి. అనీల్ కుమార్, గిరిజరాణి, ఆంద్రేయ. చల్లా ధనలక్ష్మీ, భీముడు, విన్నకోట వీరాయ్యనాయుడు, తోట నారాయణ తదితరులు ప్రసంగించారు. పట్టణ ఎస్.ఐ. రవిశంకరరెడ్డి, సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

మూగజీవాలకు ఉచిత వైద్యశిబిరం

కర్లపాలెం టౌన్ జనవరి 4 మనంన్యూస్: మూగజీవాలకు వైద్యసాయం అందించేందుకు జన్మభూమి మా ఊరు కార్యక్మంలో భాగంగా ఉచిత పశువైద్యశిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఏస్తేరమ్మ, పరమ శివారెడ్డితో కలిసి ప్రారంభిం చారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో సర్పంచ్ ఏస్తేరమ్మ మాట్లాడుతూ నోరులేని మూగజీవాలకు చేసే సేవలు భగవంతునికి చేసే సేవాలతో సమానమని అన్నారు. కార్యక్రమంలో పశువైద్య అధికారి పి.శ్రీనివాసరావు,పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. మండల అభివృద్ధి అధికారి శరత్‌బాబు,తహశీల్‌దార్ ఎన్.వి. ప్రసాదు పశుపోషకులు పాల్గొన్నారు.

అధికారుల తీరు మార్చుకోవాలి

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు

సత్తెనపల్లి, జనవరి 04(మనం న్యూస్) : ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమంలా కాకుండా టీడీపీ సమావేశంలా ఉందని దానికి అధికారులు వత్తాసుపలుకుతున్నారని, వారి తీరు మార్చుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. గురువారం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రజలకు కావల్సిన సంక్షేమ పథకాల గురించి తెలియజేసి అర్హులైన వారికి వర్తించే విధంగా చూడాలన్నారు.కాని నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు జన్మభూమి కార్యక్రమాన్ని పార్టీ సమావేశంలా మార్చి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మండలంలోని భృగుబండ గ్రామంలో ప్రజాప్రతినిధులు పాల్గొనవలసిన జన్మభూమి కార్యక్రమంలో స్పీకర్ కోడెల శివప్రసాదరావు కుమారుడు కోడెల శివరామ్ పాల్గొని చంద్రన్న కానుకలు లబ్ధిదారులకు పంపిణీ చేయడంపై ఏ అధికారంతో స్పీకర్ తనయుడు జన్మభూమి కార్యక్రమాలకు హాజరవుతున్నాడని, నియోజకవర్గంలో అధికారులు అధికారపార్టీ నాయకుల మోచేతి నీళ్ళు తాగుతున్నారని మండిపడ్డారు. ఏ హోదాతో కోడెల శివరామ్ ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరవుతున్నాడో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఇటీవల పులివెందులలో జన్మభూమి కార్యక్రమంలో ఎంపీ అవినాశ్‌రెడ్డి మాట్లాడుతుండగా టీడీపీ కార్యకర్త అతని వద్ద నుంచి చంద్రబాబు ఎదురు మైకు లాక్కోవడంపై అధికార పార్టీ రాష్ట్రంలో ఏ విధంగా పని చేస్తుందో ఇట్టే అర్థం అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల కోసం పోరాడాలన్నారు.

విజయవాడ దుర్గ గుడిలో జరిగిన తాంత్రిక పూజలు చంద్రబాబు సతీమణి ఆదేశాలమేరకే జరిగాయని, దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని అంబటి అన్నారు. దీనిపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలన్నారు. పెదకూరపాడు వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ ప్రజాపాలనలో కుటుంబ రాజకీయాలు చేయడం తగదు. నియోజకవర్గంలో బ్రిటీష్ ప్రభుత్వం తరహా పాలన సాగుతుందని, టీడీపీకి ఇదే ఆఖరి జన్మభూమి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కోడిరెక్క దేవదాసు, నాగూర్‌మీరాన్, అచ్చుత శివప్రసాద్, సయ్యద్ మహబూబ్, కలి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంబటి రాంబాబు

రంగనాయక స్వామికి వెన్నఆలంకరణ



జగ్గయ్యపేట జనవరి 4 మనం న్యూస్ : పట్టణంలో వేంచేసియున్న శ్రీ రంగనాయకస్వామి ఆలయంలో ధనుర్మాస సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో రంగనాయకస్వామి, గోదాదేవీ ఉత్సవ విగ్రహాలకు వెన్నతో ఆలంకరణ నిర్వహించారు. అనంతరం కురువెళ్ళవాసు, కురువెళ్ళ విష్ణువర్ధనరావు ద్రవ్యసహాయంతో స్వామివారికి గరుడసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

కోటీశ్వరుల చట్టాలతో ప్రజలకు ఒరిగేదేమీలేదు

వినుకొండ, జనవరి 04, మనం న్యూస్ : రాష్ట్ర శాసన సభలో 80 శాతం మంది కోటీశ్వరులు, బడా వ్యాపారులున్నారని, వారు చేసే చట్టాలు సామాన్యులకు, రైతులకు ఉపయోగపడే విధంగా ఉండని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ 24వ మహా సభలు పట్టణంలోని షాదీఖానాలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా సభకు ముఖ్య అతిదిగా హజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ వినుకొండ ప్రాంతాన్ని కుల,మత,రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉంచేందుకు సిపిఐ పార్టీ పోరాడుతుందన్నారు.

శాసన సభలలో కోటీశ్వరులు ఉండటంతో ప్రజలకు ఉపయోగపడే చట్టాలు కాకుండా ప్రజలకు బట్టల పంపిణి, పండగలకు సరుకుల పంపిణి వంటివే తప్ప, దేశానికి అన్నంపెట్టే రైతుకు ఉపయోగపడే బిల్లులు మాత్రం అమలు కావటం లేదన్నారు. సిపిఐ నాయకులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ వినుకొండ అంటే ఎర్ర గడ్డ అని, పులుపుల శివయ్య పార్టీ వారసత్వం పునికిపుచ్చుకొని అభ్యుదయ భావాలతో ముందుకు సాగుతున్న ప్రాంతం అని వివరించారు. అనంతరం పలువురు నాయకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

బాపట్లలో 7న జన్మభూమి 5కె.రన్

బాపట్ల టౌన్ జనవరి 4 మనంన్యూస్: బాపట్ల పురపాలక సంఘం పరిధిలో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7వ తేది ఉదయం 6 గం॥ల నుంచి 7 గంటలవరకు బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద నుండి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వరకు 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బాపట్ల మున్సిపల్ కమీషనర్ తుమ్మల వెంకట కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లీశ్వరి ప్రారంభిస్తామన్నారు.

దినఫలం (జనవరి 5)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మీకు ప్రాధాన్యం పెరుగుతుంది. వేతనాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యాపారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. పైఅధికారుల నుంచి మాట పడే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

పైఅధికారులు మీ మీద నమ్మకంతో మీకు కొన్ని ముఖ్యమైన పనులు అప్పగించే అవకాశం ఉంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో మార్పులు చేర్పులకు అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త. ఆదాయానికి లోటు ఉండదు. మీ సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమ వ్యవహారాలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

స్థాన చలనానికి, ప్రయాణాలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలకు మాత్రం ఇది సమయం కాదు. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు అదుపు తప్పుతాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. కోర్టు కేసులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి. ప్రేమలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

సహచరులు, సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో కాస్తంత ఒత్తిడి తగ్గుతుంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆదాయం బాగానే ఉంటుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతాయి. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ అవసరం. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయానికేమీ లోటుండదు కానీ, ఖర్చులు మీద పడతాయి. ఉద్యోగం మారే సూచనలున్నాయి. బంధువులతో వాగ్వాదాలు తలెత్తుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఆర్థికంగా బాగానే ఉంటుంది. ప్రమోషన్ మీద బదిలీకి అవకాశం ఉంది. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రేమలక, పెళ్లి సంబంధాలకు సమయం అనుకూలంగా ఉంది. ఆదాయం తగ్గే అవకాశ ం ఉంది. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. దూర ప్రయాణాలు సంభవం. వ్యాపారులకు బాగుంది.

సమాచారహక్కు చట్టంపై అవగాహన సదస్సు

జగ్గయ్యపేట రూరల్, జనవరి 4 మనం న్యూస్ : చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో సమాచారహక్కు చట్టంపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. సమతాసైనిక్ దళ్ ఆర్గనైజర్ బొడ్డు వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పౌరసమాజ ఐక్య సేవా సంఘం వ్యవస్థాపకులు కురగంటి హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై అణగారిక వర్గాలకు అవగాహన కల్పించటంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్ర సమాచార కమీషనర్లను నియమించుటలో నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.


సమాచార హక్కు చట్టం నూతన కమిటీ సభ్యులు

సదస్సు అనంతరం జగ్గయ్యపేట మండల సమాచార హక్కు కమిటీ ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షురాలుగా కోట అరుణకు మారి, ఉపాధ్యక్షులుగా పొదిలి రత్నం, ప్రధాన కార్యదర్శిగా లింగం ఉషాకుమారి, కార్యదర్శిగా ఎ.కాంతరావు, కోశాధికారిగా ఆర్.వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా ప్రత్తిపాటి మాధురి, భూక్యలక్ష్మీ, యం.వెంకటరమణ, మేడ వెంకటరత్నం, ఆర్.కుటుంబరావు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా దేవరకొండ శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వర్లులుగా నియమించడం జరిగింది.

రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో

రహదారి భద్రతపై సూచనలు

జగ్గయ్యపేట, జనవరి 4 మనం న్యూస్ : వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జయకుమార్ తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో రహదారి భద్రత సూచనల స్టిక్కర్లను రామ్‌కో సిమెంట్స్ అధికారులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపటం వలన అనేక రకాల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఇలాంటి వాటివలన కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం నేరమని ఇటీవల కాలంలో ఆటోలను యువకులు విచక్షణారహితంగా నడపటం ద్వారా మరిన్ని ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆటోలలో లౌడ్ స్పీకర్లను వినియోగించడం నేరమని, అదేవిధంగా ప్రతి ఆటోలో పరిమితికి మించి ఎక్కిం చరాదని హెచ్చరించారు. ప్రయాణికులు కూడా తమయొక్క ప్రయాణాలను సుఖవంతంగా చేరేం దుకు ఆలోచన చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రామ్‌కో సిమెంట్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


వాహనాలకు భద్రత సూచనల స్టిక్కర్లను అంటిస్తున్న సిఐ జయకుమార్, రామ్‌కో సిబ్బంది

బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా విద్యార్థులు ర్యాలీ

జగ్గయ్యపేట, జనవరి 4 మనం న్యూస్ : జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులు బహిరంగ మలవిసర్జన, బహిరంగ మూత్రవిసర్జన నిరోధించాలంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతిఒక్కరూ బహిరంగ మల, మూత్ర విసర్జనలు మానుకొని మరుగుదొడ్లను వినియో గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోగికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందజేత

ముదినేపల్లి : (మనం న్యూస్) : పేదరికం వలన వైద్యానికి నోచుకోక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అనేక మంది నిరుపేదలకు వైద్యసహాయం అందిస్తున్న శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ గొప్ప మానవతావాది అని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు మెండెం రాంబాబు అన్నారు. కేసరపల్లి శావారు వెంకటనరసింహాపురం కాలనీలో నివసిస్తున్న తుమ్మల లక్ష్మణరావు కుమారుడు తుమ్మల కొండలు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యులను సంప్రదించగా శస్త్రచికిత్స చేయవలసి ఉంటుందని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్న కొండలు ఎమ్మెల్యే వంశీని కలిసి తన పరిస్థితిని వివరించగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.40,000 ఆర్థికసహాయం మంజూరు చేయించారు. ఆ మొత్తానికి చెక్కును స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మెండెం రాంబాబు బాధితునికి అందించారు. కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయ ప్రసాద్, కార్యాయ ప్రతినిధి చింతల వెంకటేశ్వరరావు, శేఖర్ తదితరు లు పాల్గొన్నారు.


సహాయం అందిస్తున్న వల్లభనేని వంశీ

నవ్యాంధ్రను స్వర్ణాంధ్ర చేయటమే సి.ఎం.లక్ష్యం

బాపట్ల రూరల్, జనవరి 4 మనంన్యూస్: నవ్యాంధ్రను స్వర్ణాంధ్ర ఆంధ్ర ప్రదేశ్ చేయటమే సి.ఎం.నారాచంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమని, అందుకు అయన అహోరాత్రులు కృషిచేస్తున్నారని, బాపట్ల ఎం.పి.పి., రాష్ట్ర ఎం.పి.పిల సంఘం ఉపాధ్యాక్షురాలు మానం విజేత అన్నారు. బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామంలో గురువారం మధ్యాహ్నం జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమానికి విజేత ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఆమె మాట్లాడుతూ నారాచంద్రబాబు నాయుడు పదవి చెపట్టింది మొదలు నేటివరకు రాష్ట్రంలో రైతులకు 24వేల కోట్ల రూపాయిల రుణమాఫీచేశారన్నారు. విద్యావైద్య రంగాలతోపాటు, రైతుల కోసం వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు భారీగా నిధులు కేటాయించి అన్నదాతలకు ఏనలేని సేవలు అందిస్తున్నారని కోనిఆడారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మానం విజేత కోరారు. కార్యక్రమంలో ఎం.పి.డి.ఒ.డి. సబ్బారావు, ఎం.ఇ.ఒ. నిరంజన్, గ్రామ సర్పంచ్ సుబ్బారామయ్య, ఎం.పి.టి.సి. పంగులూరి కమల, డి నాగ మల్లేశ్వరి, కోఆపరేటివ్ సొసైటి అధ్యక్షులు పంగులూరి శ్రీనివాసరావు,స్పెషల్ ఆఫీసర్ రత్నావళి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నరసాయపాలెం, చుండూరుపల్లి గ్రామాల్లోజరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాలకు ఎం.పి.పి. మానం విజేత ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.

ప్రజల వద్దకు పాలన



పెదకూరపాడు,జనవరి 4 మనం న్యూస్: :: జన్మభూమి మా ఊరు 5 విడత ద్వారా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ప్రజల వద్దకే పాలనలా మీ గ్రామాల్లో అన్ని శాఖల అధికారులు వచ్చి అర్జీలను స్వీకరించి పరిష్కారం చూపుతారని ఎంఎల్ఏ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గురువారం అబ్బురాజుపాలెం, జలాలపురం, పాటిబండ్ల గ్రామాల్లో నిర్వహిస్తున్న 5 విడత జన్మభూమి కార్య క్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత జన్మభూమిలో ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఈ జన్మభూమిలో పంపిణీ చేయడం జరుగుతుందని అనంతరం లబ్దిదారులకు గృహ మంజూరు పత్రాలు రేషన్ కార్డులు పింఛన్‌లు పంపిణీ చేసారు. డ్వాక్రామహిళ పిల్లలకు స్కాలర్ షిప్పులు పంపిణీ చేసారు. ఉపాధి కూలీలకు పలుగు పార అందించారు. అనంతరం రైతులకు థైవాన్ ఇంజన్‌లు అందించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా ఎంపిడివో మాట్లాడుతూ అబ్బురాజుపాలెంలో 14 అర్జీలు, జలాలపురంలో 17 అర్జిలు, పాటిబండ్లలో 74 అర్జిలు అందాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిడిసిసి బ్యాంక్ డైరెక్టర్ బుజ్జి, జడ్పిటిసి మస్తాన్ షరీఫ్, ఎంపిపి పాటిబండ్ల శివమ్మ, రాష్ట్ర తెదేపా మైనార్టీ సెల్ నాయకులు నూర్జహాన్, వేగుంట రాణి, భాష్యం ఆంజనేయులు, గల్లాబాబు రావు, వడ్లమూడి అప్పారావు, వేమూరి వెంకటప్పయ్య, తహసిల్దార్ ఎస్వి శ్రీనివాసులు, ఏపియం సునీత, ఏపివో, హైసింగ్, పవర్, ఆర్‌డబ్యుఎస్ ఏఈలు, దంత వైద్యులు భాగ్యలక్ష్మీ, పిహెచ్‌సి వైద్యులు డా. అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో

ఎమ్మార్పీఎస్‌ను అణిచి వేయలేరు



పెదకూరపాడు జనవరి 4 మనం న్యూస్: :: జాతీయ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను మంగళవారం తెలంగాణ ప్రభుత్వం అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంలో విలువలను అణగ తొక్కడమే అని అక్రమ అరెస్టులతో ఎమ్మార్పిఎస్ ను అణిచి వేయలేరని నియోజకవర్గ నాయకులు జీవన్ మాదిగ తెలిపారు. గురువారం కాలచక్ర రహదారిపై వారు భైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూసోబు మాదిగ మాట్లాడుతూ గత 24 సం.లుగా ఎమ్మార్పిఎస్ రిజర్వేషన్ కోసం న్యాయమైన పోరాటం చేస్తుందని రా ష్ట ప్రభుత్వాలు ఈ పోరాటాన్ని అణిచి వేసేందుకు మా నాయకులను అన్యాయం చేస్తున్నారని మాదిగల మనోభావాలను దెబ్బతీస్తే రానున్న ఎలక్షన్‌లో మా వంతు ప్రతాపం చూపుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు నల్లపాటి మరియదాసు మాదిగ, నాగార్జున , రమేష్, సూరిబాబు, నల్లపాటి చిన్న, నాని, సునీల్, నవీన్, ఆశీర్వాదం, పరగటి పెద్దబ్బాయిలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలికి అవార్డు

నూజెండ్ల, జనవరి 04, మనం న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాల ఈశ్వరమ్మ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్నారు. సర్వశిక్ష అభియాన్ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విశాఖ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. అవార్డుతో పాటు రూ. 10వేల నగదు, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

మరుగుదొడ్లు నిర్మించండి పరిసరాలను కాపాడండి

పెదకూరపాడు , జనవరి 4 మనం న్యూస్: ::మండల పరిధిలోని లింగం గుంట్ల , కంభం పాడు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గ్రామాల్లో పర్యటించి గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నినాదాలు చేసారు. మరుగుదొడ్లు నిర్మించండి, ఆరోగ్యాన్ని కాపాడండి, బహిరంగ మలవిసర్జన నేరం అంటూ గ్రామాల్లో పుర వీధుల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు శీలం నేని సాంబశివరావు , తదితరులు పాల్గొన్నారు.

ఆటో నడుపుతున్న జడ్పిటిసి షరీఫ్

పెదకూరపాడు , జనవరి 4 మనం న్యూస్: :: మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో ముస్లీం కార్పోరేషన్ ద్వారా లబ్దిదారులకు వచ్చిన ఆటోను గురువారం జడ్పిటిసి షరీఫ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాకతీయ జూనియర్ డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు

పెదకూరపాడు జనవరి 4 మనం న్యూస్: మండలపరిధిలోని అబ్బురాజు పాలెం గ్రామంలో శ్రీకాకతీయ జూనియర్, డిగ్రీ కాలేజి విద్యార్థులచే గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి మా ఊరుగ్రామ సభలో భాగంగా కళాశాల యాజమాన్యం విన్నూత్న ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కావూరి గీతారాణి, మండల తెదేపా అధ్యక్షులు రాంగోపాలరావు, మాజి ఎంపిపి గల్లాబాబు రావు, డిసి చైర్మెన్ వడ్లమూడి అప్పారావు, కాల్వఅప్పారావు, కళాశాల అశోక్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.న

దళితుల బహిష్కరణ పై ఖండన

వినుకొండ, జనవరి 04, మనం న్యూస్ : కర్నూల్ జిల్లా రుద్రవరం మండలం నామాలదిన్నె గ్రామంలో దళితులను గ్రామ బహిష్కరణ చేయడం దుర్మార్గమైన చర్య అని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నరసరావుపేట డివిజన్ అధ్యక్షులు కొటికల చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎట్టి పనిచేయలేదని గ్రామ బహిష్కరణ చేయటం హేయమైన చర్య అన్నారు. చట్టాలను సక్రమంగా అమలు చేయకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. దళితులంతా ఏకమై సమిష్టిగా ఎదుర్కొవాలన్నారు. ఈ సమావేశంలో వినుకొండ అధ్యక్షులు పి. సునీల్ కుమార్, బొల్లాపల్లి, నూజెండ్ల, శావల్యాపురం మండలాల సభ్యులు, తదితరులున్నారు.

స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన ప్రచారం

జగ్గయ్యపేట జనవరి 4 మనం న్యూస్ ః పట్టణంలోని 11 వార్డులో జన్మభూమిమాఊరు కార్యక్రమంలో 3వ రోజు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ చారుగుండ్ల వెంకట లక్ష్మీనారాయణ (కొండ) మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ నివాసాలను, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెప్మా సి.వో వెంకట్ మాట్లాడుతూ మెప్మా ద్వారా ప్రతి డ్వాక్రా మహిళలు స్వచ్ఛభారత్ పై అవగాహన కలిగిఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నం సీతారామకృష్ణప్రసాద్, శ్రీనివాస బాబు, శ్రీరాం రామకృష్ణ, అంగన్‌వాగడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో మహాశాంతి హోమం

వినుకొండ, జనవరి 04, మనం న్యూస్ : లోక కళ్యాణార్ధం మహాశాంతి హోమం కార్యక్రమం గురువారం నిర్వహించారు. పట్టణంలోని బొసుబొమ్మ సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ సీతారామస్వామి దేవాలయంలో శాంతిమెం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాశాంతి మెం లోకకళ్యాణార్ధం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ హోమంలో మేడం రమేష్ దంపతులు, అచ్యుత నాగేశ్వరరావు దంపతులు, కొల్లిపర నాగేశ్వరరావు దంపతులు కూర్చున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జి.లీలావతి, సనిశెట్టి లక్ష్మీనారాయణ, ఎ.రాజా, కజ్జాయం మోహన్‌రావు, వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సుబ్బారావు, కార్యదర్శి తాతా సత్యనారా యణ, ఆలయ ఈవో నాగేశ్వరరావు, ఆలయ అర్చకులు నారాయణ, రామ్మోహన చార్యులు పాల్గొన్నారు.

భక్తి మార్గంలో పయనించాలి

వినుకొండ, జనవరి 04, మనం న్యూస్ : ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో పయనించాలని ఎఐటిసిసి నేషనల్ ఉమెన్స్ ప్రెసిడెంట్ ఈ.మాలతి బాబురావు అన్నారు. పట్టణంలోని సీతయ్య నగర్ నందు ది కాలేజ్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి మనిషి భక్తి మార్గంలో నడవాలని కోరారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేయడానికి ఆదర్శవంతులుగా మారాలన్నారు. బివోయుఐ డైరెక్టర్ జయశాంతి, పిడి సుందర రావు పిలుపు మేరకు ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో బి. సురేష్, తుళ్ళూరి బ్రహ్మం, ఎం.దేవదానం, ఎఐటిసిసి రాష్ట్ర ప్రెసిడెంట్ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

నూజెండ్ల, జనవరి 04, మనం న్యూస్ : శివశక్తి ఫౌండేషన్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పౌండేషన్ మేనేజర్ జీ.వి.రమణారావు అన్నారు. నూజెండ్ల మండలంలోని పాతకొత్తపాలెం, కొత్తకొత్తపాలెం గ్రామాలలో ఉచితం కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైద్యశిబిరంలో సుమారు 302 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారీలో 211 మందికి కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

శావల్యాపురం, జనవరి 04, మనం న్యూస్ : బహిరంగ మలమూత్రవిసర్జనను అరికట్టాలని కోరుతూ మండలంలోని కారుమంచి గ్రామంలో పాఠశాల విద్యార్దులు గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూన ఓడిఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే విధంగా ర్యాలీ నిర్వహించటం జరిగిందన్నారు.ర్యాలీలో ఎంపిపి యరమాసు అనంతమ్మ, జెడ్పిటిసి మల్లవరపు రవి కుమార్, సర్పంచ్ మల్లవరపు నాగమ్మ, హెచ్‌ఎం, విఆర్వో, పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు టెస్ట్ పేపర్ల అందజేత

నూజెండ్ల, జనవరి 04, మనం న్యూస్ : చంద్రన్న విద్యాజ్యోతిలో భాగంగా 10వ తరగతి విద్యార్దులకు టెస్ట్ పేపర్లను గురువారం అందించారు. నూజెండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో 10వ తరగతి విద్యార్దులకు జెడ్పిటిసి ఎం. ఆదెమ్మ చేతల మీదగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి అంజమ్మ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ, జెడ్‌పిహెచ్ స్కూల్ అన్నపూర్ణమ్మ, జీ. వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్నతోనే రాష్ట్రాభివృద్ధి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీ.వి



సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ఈపూరు, జనవరి 04, మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులు అన్నారు. మండలంలోని అంగలూరు, ఈపూరు గ్రామాలలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఆయన హజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను మంజూరు చేసిందన్నారు. రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాద్యమన్నారు. ఇళ్ళులేని నిరుపేదలందరికి ఇళ్ళ నిర్మాణం చేపట్టి తీరుతామన్నారు. పించన్లతో వృద్దులకు భరోసా కల్పించారన్నారు. అనంతరం గర్భిణీల సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. మోడల్ స్కూల్, కేజిబివి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ విజయచందర్, సర్పచ్‌లు గోగుల సుబ్బయ్య, పతకమూరి పుల్లమ్మ, ప్రత్యేకాధికారి సుభాషిణి, ఎంపిపి రాపర్ల రామాంజమ్మ, జెడ్‌పిటిసి కన్నయ్య, తహశీల్దార్ టి. ప్రశాంతి, ఎంపిడివో ఈవూరి బూసిరెడ్డి, డిప్యూటి తహశీల్దార్ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాపర్ల జగ్గారావు, ఎంపిసిలు, సొసైటి అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, పోట్ల నాగేశ్వరరావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


భూసార పరీక్షలు నిర్వహించడం మూఢాచారం

- ఐదో రోజుకు చేరిన ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం
- సుభాష్ పాలేకర్



శిక్షణ ఇస్తున్న ప్రకృతి వ్యవసాయ పితామహుడు సుభాష్ పాలేకర్

గుంటూరు, జనవరి 4, మనం ప్రతినిధి : భూమిపై పొర ఒక అంగుళం మేర ఏర్పడడానికి 500 సంవత్సరాలు పడుతుందనీ, భూసార పరీక్షలు నిర్వహించడం ఒక మూఢాచారమని ప్రకృతి వ్యవసాయ పితామహుడు సుభాష్ పాలేకర్ అన్నారు. గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు బైబిలు మిషను ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ శిక్షణ తరగతులు ఐదో రోజుకు చేరాయి. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ డా. హరి జవహర్‌లాల్ ప్రారంభించారు. ఈసందర్భంగా పాలేకర్ మాట్లాడుతూ భూమి లోపలి పొరలోకి వెళ్లిన కొలరి పోషకాల మోతాదు చాలా ఎక్కువవుతుందని కేవలం 6 అంగుళాల పైపొర మట్టి నమూనాలను తీసుకొని పిహెచ్ విలువలను తెలియజేసే మట్టి పరీక్షలు చేసి రసాయనిక ఎరువులు మందులు వాడాల్సిందిగా రైతులకు సిఫారసు చేయడం అశాస్త్రీయమన్నారు. జీవనద్రవ్యం పిహెచ్ విలువల్లోని తేడాను నివారించి సమతుల్యతను సాధిస్తుందని తెలిపారు.



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న రైతులు



పెదగొల్లపాలెం జన్మభూమి సభలో పవర్ స్ప్రేయర్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ సతీష్

ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

కర్లపాలెం, జనవరి 4, మనంన్యూస్: ప్రజాల సంక్షేమం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు అనునిత్యం కృషి చేస్తున్నారని జిల్లా శాసనమండలి సభ్యుడు తెదేపా బాపట్ల అసెంబ్లీ ఇన్‌చార్జ్ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం పంచాయితీ కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన జన్మభూమిమా ఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విచ్చేసిన ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామంలో నూరుశాతం అభివృద్ధి పనులు చేపట్టేందుకు జన్మభూమి మా ఊరు కార్యక్రమంద్వారా గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటిని అక్కడిక్కడే పరిష్కరించాలని ప్రదాన లక్ష్యంగ ఈ కార్యక్రమం ప్రవేశపెట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టినప్పటినుండి నేటివరకు రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజానాయకుడుగ పేరుతెచ్చుకున్నారన్నారు. పట్టిసీమాద్వారా చివరి అయకట్టుపోలాలకు సాగునీరు అందించి పంటలను సస్యశ్యామలం చేసి అన్నదాతల మోముల్లో ఆనందం వెళ్ళివిరిసేలా చేసిన, ఘనత చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు. ప్రతి పేదోడికి పక్కా గృహం నిర్మించాలిని, ప్రతి ఇంటికి నీటి కుళాయి ఏర్పాటు చేయాలని, మంత్రి నారాలోకేష్ కలలు నేరవేరబోతున్నా యన్నారు. ప్రదానంగా జన్మభూమి కార్యక్రమంద్వారా ఫించన్, రేషన్ కార్డులు పక్కాగృహలు,తాగుసాగునీరు సమస్యలను పరిష్కరించే వేదికగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రలు జన్మభూమి సభల్లో పాల్గొని సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందించి లబ్ధిపొందాలని అన్నంసతీష్ కోరారు. జన్మభూమి నోడల్ అధికారి మోహనరావు మాట్లాడుతూ ప్రజలకోసం నిరంతర శ్రమజీవిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాటుపడుతుందన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమం ప్రజలకు వరంలాంటిదిఅన్నారు. కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ.శరత్‌బాబు, ఎం.పి.పి.మాడా వెంకటరత్నం,తహశీల్‌దార్ ఎన్.వి.ప్రసాద్,జన్మభూమి కోఆర్డినేటర్ సుజాత, కార్యదర్శి పులుగు రాంబాబు,మండల పార్టీ అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి,గ్రామ సర్పంచ్ మార్పు కనకరత్నంతదితరులు పాల్గొన్నారు.

మండలంలో జన్మభూమి కార్యక్రమాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వత్సవాయి, జనవరి 4, మనం న్యూస్:

గ్రామగ్రామాన ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జన్మభూమిమాఊరు కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తుంది. నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండలంలో ప్రతిగ్రామంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారులకు చంద్రన్న భీమా, కానుకలను అందజేస్తున్నారు.

గురువారం మండలంలోని ఆళ్ళూరుపాడు, వేమవరం గ్రామాలలో జరిగిన కార్య క్రమాల్లో శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొని విశిష్టతను తెలుపుతూ అర్హులైనవారి నుండి అర్జీలను స్వీకరిస్తున్నారు. పంచాయితీకి సంబంధించిన అందరూ అధికారులు గ్రామసభలలో పాల్గొనటంతో అర్హులైన లబ్దిదారులను గుర్తించి చంద్రన్న కానుకలను అంద జేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జోన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, తహశీల్దార్ భోజరాజు, యంపిడివో జయచంద్రగాంధీ, పెద్దిరామారావు, చిట్టూరి రమేష్, అధికారులుతదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే